వాడవాడలా గణతంత్ర వేడుకలు

- 75 మీటర్ల భారీ జాతీయజెండాతో వెస్ట్ బెర్రీ స్కూల్ విద్యార్థులు ర్యాలీ
- పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం

తెనాలిరూరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయపార్టీల కార్యాలయాలతోపాటు, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాను శుక్రవారం ఆవిష్కరించి గౌరవించారు. దేశభక్తిని చాటారు.

కోర్టుల ప్రాంగణంలో..

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వేణుగోపాలరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ షరీఫ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వివేక్‌వర్ధన్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. శ్రీసీత, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఇతర న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాద గుమాస్తాలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్లలో..

తెనాలి డీఎస్పీ కార్యాలయం, వన్‌టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, రూరల్ సర్కిల్ కార్యాలయాల్లో డీఎస్పీ బి. జనార్ధనరావు, సీఐలు దశరథరామారావు, ఎస్ వెంకట్రావు, ఎస్.రమేష్‌బాబు, కె.శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెనాలి ప్రభుత్వ రైల్వే పోలీసు కార్యాలయం వద్ద జాతీయ జెండాను జీఆర్పీ ఎస్ఐ ఎల్.సరస్వతి ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె. రవిబాబు జెండాను ఆవిష్కరించారు.

డీఎంసీ హోంలో..

ఐతానగర్ ప్యాడిసన్ పేటలోని డీఎంఆర్ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలో మేనేజర్-కరస్పాండెంట్ రెవ ఎస్.ఇమ్మానియేల్‌దాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ విశేషాలను విద్యార్థులకు వివరించారు. జాతీయ గీతం ఆలపించి విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తెనాలిటౌన్: 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాల్లో వైభవంగా జరిపారు.కొలకలూరులోని పంచాయతీ కార్యాలయంలో జాతీయజెండాను పంచాయతీ కార్యదర్శి సూరపనేని కల్పన ఎగురవేశారు. విద్యార్థులకు బిస్కెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చెక్కా సీతమ్మ, పంచాయతీ వార్డు సభ్యులు రావూరి రవిబాబు, కాలిశెట్టి రంగారావు, నాగూరా, తిరుమలశెట్టి హేమలత, వీఏఏ నాగరాజు, జగదీష్, శ్రీకాంత్, మనోజ్, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కోర్టుల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

■ బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్‌బెర్రీ స్కూల్ ఆధ్వర్యంలో 75 మీటర్ల పొడవైన జాతీయజెండాను రజకచెరువు సెంటర్ నుంచి లక్ష్మీ డీలక్స్, మెయిన్ రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని టుటౌన్ సీఐ వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టివి.సుబ్రమణ్యం, ఎవో ఆదినారాయణ, డీఎం శ్రీనివాస్, కోర్డినేటర్‌లు వెంకటనారాయణ, భానుప్రియ, దివ్య, నాగజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ రూరల్ మండలం కొలకలూరులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు అడుసుమల్లి పద్మ జెండాను ఎగురవేశారు. పాఠశాలకు నూరు శాతం హాజరైన విద్యార్థులకు బహుమతులను స్కూల్ కమిటీ చైర్మన్ పినపాటి అనిల్‌కుమార్, హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు అన్నారావు, పూర్ణచంద్రరావులు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని సైన్స్ ఉపాధ్యాయుడు మారుతీకిరణ్‌కు బహుకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలుచోట్ల జాతీయపతాక ఆవిష్కరణలు చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు అడపా సంపత్‌రాయుడు శివాజీచౌక్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో విజయభాస్కరరెడ్డి, టి.అనంతాచార్యులు, బిట్రా కనకదుర్గ, కె.ప్రశాంతి, ఎం.కనకదుర్గ, కె.వాసుదేవనాయుడు, దారా సాయిగుప్త, కుశలం రాజ్‌జైన్, అడుసుమల్లి సుధాకర్, శిఖా రవీంద్ర, సీతారామారావు పాల్గొన్నారు.

■ కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో గణతంత్ర వేడుకలను జరిపారు. జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఇటీవల మృతిచెందిన అసోసియేషన్ నాయకుడు బొమ్మదేవర వెంకటేశ్వరరావు పేరుతో ఏర్పాటుచేసిన లిఫ్ట్‌ను ప్రారంభించారు.

■ మండలపరిషత్ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఎంపీడీవో వి.ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ కార్యలయంలో ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి.సుబ్బారావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడిఏ ఎస్.ఉషారాణి జెండా ఆవిష్కరించారు. వ్యవసాయాధికారి జి.ప్రేమసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లిపర: భారత 75వ గణతంత్ర వేడుకలను కొల్లిపరలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో, రెవెన్యూ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో వి.విజయలక్ష్మి, తహసీల్దారు జి. నాంచారయ్య గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత వివరించారు. సిబ్బంది మిఠాయిలు పంచిపెట్టారు. పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ ఆర్.రవీంద్రరెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించి, సచివాలయం మహిళా పోలీసులకు గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. వివిధ గ్రామ సచివాలయంలో ఆ గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈవోలు సాల్మన్ రాజ్, ఝాన్సీలత, పాఠశాల కమిటీ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు జాతీయజెండాను ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కొల్లిపర సర్పంచ్ పిల్లి రాధిక, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఇవోఆర్డీ పూర్ణశంకరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అవుతు పోతిరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, ఆరిగ చంద్రారెడ్డి మంద్రు రాజు, పిల్లి గంగాధర్ ఆర్ఐ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

తెనాలిఅర్బన్: రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పేర్కొన్నారు. చినరావూరు పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పార్కులో శుక్రవారం నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను అసోసియేషన్ అధ్యక్షుడు, 15వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ఎగురవేశారు. అనంతరం భారత రాజ్యాంగంపై క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్‌లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కొత్తమాసు కుమార్, ముత్తేవి రవీంద్రనాథ్, జొన్నాదుల నరసింహారావు, ఈఎల్‌వీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

■ గణతంత్ర దినోత్సవ వేడుకలను వీఎస్సార్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ ఏగురవేశారు. ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన వేడుకలలో తమ విద్యార్థి ఎం వంశీకృష్ణ పాల్గొనటం కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

■ సుందరయ్య నగర్‌లోని మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ యనమల ఈశ్వర్ జెండాను ఏగురవేశారు.

■ జేఎంజే కళాశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ప్రిన్సిపల్ సిస్టర్ షైనీ ఎగురవేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

■ జనసేన పార్టీ తెనాలి నియోజకవర్గ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఎగురవేశారు. జాతీయ భావం, రాజ్యాంగ స్ఫూర్తిని అందరు కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...

తెనాలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. స్థానిక గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు. నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పార్టీ క్లస్టర్ అధ్యక్షుడు మద్దాళి శేషాచలం, షేక్ దుబాయ్‌బాబు, పార్టీ నాయకులు దేసు శ్రీనివాసరావు, మన్నవ ప్రభాకర్, ఎన్‌వీ బ్రహ్మం, అక్కిదాసు కిరణ్, గ్యాస్ సుభాని, కుర్రా యశ్వంత్, ఉడుముల మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కార్యాలయం ప్రారంభం....

పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే శివకుమార్ సమక్షంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక చేతులమీదుగా ప్రారంభింపజేశారు.



డీఎంఆర్ ఎలిమెంటరీ స్కూల్లో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ర్యాలీని ప్రారంభిస్తున్న టు టౌన్ సీఐ వెంకట్రావు



కొలకలూరు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కమిటీ చైర్మన్ అనిల్



జాతీయజెండాను ఆవిష్కరించి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్



క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులతో కేసన, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ కోటేశ్వరరావు



వీఎస్ఆర్ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులు



జేఎంజే కళాశాలలో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపల్ సిస్టర్ షైనీ

రాజ్యాంగాన్ని గౌరవిస్తూ స్వేచ్ఛాయుత జీవనం

గణతంత్ర దినోత్సవంలో సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్

తెనాలి: ప్రజలంతా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ స్వేచ్ఛాయుతంగా జీవనం సాగించాలని సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యాలయ సిబ్బంది, రెడ్‌క్రాస్ సభ్యులనుద్దేశించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వెల్లడించారు. ఓటు హక్కు విలువను గుర్తించి, ప్రతిఒక్కరూ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మండల తహసీల్దార్ కె.రవిబాబు, సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తెనాలి శాఖ చైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ, సభ్యులు కొత్త కృష్ణకుమార్, కుర్రా శ్రీను, పెనుగొండ ప్రమీలరాణి, మురళి, డాక్టర్ పావనీ ప్రియాంకకు ప్రశంసాపత్రాలను అందజేశారు. రానున్న ఎన్నికల్లో దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన రెండు వీల్‌చైర్స్‌ను రెడ్‌క్రాస్, తెనాలి శాఖ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు అందజేశారు.



జాతీయజెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్

మహనీయుల త్యాగాలు యువతకు ఆదర్శం

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- ఘనంగా గణతంత్ర వేడుకలు

తెనాలి: ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాంత్ర్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్య సాధన కోసం కృషి చేసిన మహనీయులకు ఆంధ్రా ప్యారిస్ తెనాలి నిలయమని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి యువతరం ముందుకు సాగాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ మహాత్ముడు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ల చిత్రపటాలకు పుష్పాంజలి సమర్పించారు. మున్సిపల్ హైస్కూలు విద్యార్థులు జాతీయగీతం, మాతెలుగు తల్లి గీతాలను ఆలపించారు. మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాల్లో ఉత్తమంగా పనిచేస్తున్న ఉద్యోగులకు, పారిశుద్ధ్య సిబ్బందికి ఎమ్మెల్యే శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిగొప్ప ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం మార్గదర్శినిగా చెప్పారు. ఆ మహానుభావుడి ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలతో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని సోదాహరనంగా చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ ఎం.జస్వంతరావు పట్టణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఉద్యోగులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మున్సిపల్ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

క్లుప్తంగా

తెనాలి మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు బదిలీ



తెనాలిఅర్బన్: తెనాలి మున్సిపల్ కమిషనర్ మేడికొండ జశ్వంతరావు బదిలీ అయ్యారు. ఆయనను ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ చేస్తు స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ వై శ్రీలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న బి శేషన్నను నియమించారు. జశ్వంతరావు నాలుగు సంవత్సరాల ఏడు నెలల నుంచి తెనాలి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ వచ్చారు. వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారు.

రెండు రోజుల్లో ముగియనున్న కుల గణన సర్వే



తెనాలి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుల గణన సర్వే చివరి దశకు చేరింది. శుక్రవారం తెనాలి పట్టణంలోని అన్ని వార్డుల్లో వార్డు వలంటీర్‌లు, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి వారి కులాల వివరాలు నమోదు చేసి ఇంటి సభ్యులలో ఒకరితో బయోమెట్రిక్ వేయించారు. ఆదివారంతో సర్వే ముగియనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం, స్వీట్లు పంపిణీ



తెనాలిఅర్బన్: పాల్ లూక్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బ్రదర్ ఆనందన్న ఆధ్వర్యంలో పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం అల్పాహారం, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటంతో కార్మికుల పాత్ర మరువరానిదని చెప్పారు. తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహ రెయిలింగ్ ధ్వంసం



తెనాలిరూరల్: తెనాలి రైల్వేస్టేషన్ సమీపంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ మెట్లు రెయిలింగ్ ధ్వంసమైంది. గురువారం రాత్రి పొద్దుపోయాక గుర్తు తెలియని ఆటో ఢీకొట్టడంతో మెట్లకు ఉన్న రెయిలింగ్ పూర్తిగా దెబ్బతింది. శుక్రవారం ఉదయం సమాచారం అందుకున్న బీజేఆర్ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు విగ్రహం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. బీజేఆర్ కమిటీ అధ్యక్షుడు మేకల సురేష్ త్రీ టౌన్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. సీఐ ఎస్.రమేష్‌బాబు విగ్రహాన్ని పరిశీలించారు. నిందితుడిని గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

భారీ త్రివర్ణపతాకం ఆవిష్కరణ



తెనాలి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన సామాజిక సేవకులు కుర్రా శ్రీను, సయ్యద్‌భాషా ఆధ్వర్యంలో స్థానిక వహాబ్‌చౌక్‌లో భారీ జాతీయజెండాను ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతులమీదుగా జాతీయజెండాను ఆవిష్కరించారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, 13వ వార్డు కౌన్సిలరు కుర్రా సుజాత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యలవర్తి సాంబశివరావు, పార్టీనేతలు మన్నవ ప్రభాకర్, కాళిదాసు సత్యం, పిన్నెల రాఘవరావు, కాకి దేవసహాయం, తట్టుకూళ్ల అశోక్‌యాదవ్, బండ్లమూడి భాస్కరరావు, శానంపూడి రఘురామిరెడ్డి, కోట రమేష్, కుర్రా జస్వంత్, గ్యాస్ సుభాని, షేక్ మీరావలి, పెసర్లంక రమణ; మునిపల్లి వంశీ, ఉడుముల మహేష్‌రెడ్డి, అక్కిదాసు కిరణ్ పాల్గొన్నారు.

దోమకాటుతో ప్రబలనున్న వ్యాధులు

తెనాలిఅర్బన్: దోమకాటు వల్ల అనేక వ్యాధులు ప్రబలుతాయని తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ పేర్కొన్నారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి దోమల వ్యాప్తి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసి, దానికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, ఫైలేరియా, విషజ్వరాలు, డెంగీ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆరోగ్య పర్యవేక్షకులు దాసరి మల్లేశ్వరరావు, బందారు మల్లేశ్వరరావు, దీపాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఉమాకాంత్, చంద్రమౌళి తదితరులు

మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

తెనాలిరూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు కేసులు నమోదు చేశారు. కొల్లిపరలో శుక్రవారం ఎస్ఈబీ తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇద్దరు వ్యక్తులు మద్యం విక్రయిస్తుండడాన్ని గుర్తించి పరిశీలించారు. ఇద్దరి వద్ద 22 సీసాలు లభించడంతో వాటిని స్వాధీనపర్చుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. అలానే బిల్లులు లేకుండ ఇసుక తరలిస్తున్న లారీని గుర్తించి స్వాధీనం చేసుకుని దుగ్గిరాల పోలీసులకు అప్పగించారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం

తెనాలి: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 23వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కవిరాజ పార్కులోని సంఘ భవనంలో వార్షికోత్సవంతోపాటు గణతంత్ర వేడుకలను నిర్వహించారు. సీనియర్ సభ్యులచే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జనవరి నెలలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సభ్యులను సత్కరించారు. అనంతరం ఘంటసాల ఆపాత మధురాలు పాటలతో సంగీత విభావరి వీనులవిందుగా సాగింది. శ్రీషిరిడి సాయి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, మధుర గాయకుడు వెంపటి సత్యనారాయణ, ప్రవాస భారతీయుడు ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ బాబు ఆర్.వడ్లమూడి, సహజకవి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ప్రవాస భారతీయురాలు కృష్ణకుమారిని సత్కరించారు. కార్యదర్శి ప్రసాదం పూర్ణచంద్రరావు, సభ్యులు హనుమారెడ్డి, పేరిరెడ్డి, చలమయ్య, శరత్‌బాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖులకు సత్కారం

ఆక్రమణ తొలగింపు

కంచర్లపాలెం(తెనాలి): తెనాలి రూరల్ మండలం కంచర్లపాలెం పంచాయతీలో రహదారి ఆక్రమణను అధికారులు శుక్రవారం పోలీసుల సమక్షంలో తొలగించారు. దీనితో గత 3-4 నెలలుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. గ్రామంలోని నాలుగో వార్డులో గల రెండో రోడ్డు మొత్తం 9-10 అడుగుల వెడల్పు ఉంటుంది. ఈ రోడ్డు సమీప గృహ యజమాని మూడునెలల కిందట నాలుగు అడుగుల వరకు పగులగొట్టి, తన స్థలంలో కలిపేసుకున్నారు. గోడను నిర్మించి, పసుపుపచ్చ రంగు వేశారు. దీనితో ఆ రోడ్డు మూసుకుపోయింది. వాహనాల రాకపోకలకు అవకాశం లేదు. రోడ్డు ఆక్రమణపై ఆ ప్రాంతవాసులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. తెనాలి సబ్‌కలెక్టర్‌కు, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయటంతో విచారించి తగిన చర్యలు తీసుకోమని పంచాయతీకి ఉత్తర్వులు పంపారు. అయినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించి న్యాయం చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఆ ప్రకారం అధికారులు చర్యలు తీసుకున్నారు.



పంచాయతీ రోడ్డు ఆక్రమించి కట్టిన గోడ కూల్చివేస్తున్న దృశ్యం

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

తెనాలిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు మారా కుటుంబరావు సహకారంతో పెరుగు మార్కెట్ ఆవరణలో కార్మికులకు చీరలు, గాజులను క్లబ్ వ్యవస్థాపకులు కాకరపర్తి సుబ్రమణ్యం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కొణిజేటి రమేష్‌కృష్ణ, లయన్ వెచ్చా సాంబశివరావు, మున్సిపల్ కార్మికులు సంధ్య, కనకలక్ష్మి, రోజారమణి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చీరలు అందజేస్తున్న సుబ్రమణ్యం